వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 2 నవంబరు, 2023

# అప్పుల కుప్పగా రాష్ట్రం- దిక్కుతోచని స్థితిలో జనం

**పరకాలలో కాంగ్రెస్ కేడర్ బలంగా ఉంది- ఇనుగాల వెంకటరామిరెడ్డి కృషి కనిపిస్తోంది**

**కొండా దంపతుల సహకారం మరువలేనిది భారీ మెజారిటీతో గెలవడం ఖాయం**

**ముఖ్య నాయకుల సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు.**



పరకాల(వాయిస్ టుడే) పరకాలలో తన గెలుపుపై ఎలాంటి సందేహాలు లేవని కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణం స్వర్ణ గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో రేవూరి పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకుని ఆ తరువాత కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ పరకాలలో కాంగ్రెస్ కేడర్ బలహీనంగా ఉందని తాను అనుకున్న అంచనాలన్నీ తారుమారయ్యాయని, ఇనుగాల వెంకటరామిరెడ్డి కృషితో కాంగ్రెస్ కేడర్ బలంగా తయారైందని అన్నారు. ఇన్ని సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో పరకాలలో ఎదురైన అపూర్వ స్వాగతం ఏనాడూ ఊహించలేదన్నారు.

కొండా దంపతుల సహకారం మరువలేనిదని అన్నారు. పార్లమెంటు పరిశీలకులుగా తన విధిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న రవీందర్రావు ఉత్తమ్ దల్వికి, మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేత ప్రకాశ్ రాథోడ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు శ్రవణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తానని మాటిచ్చారు. ముఖ్య నాయకులతో సమావేశం కావడానికి ముందు పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకున్నారని, స్వామి ఆశీస్సులతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి వైఖరితో విసిగిపోయిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ కుటుంబం దిట్ట అన్నారు. అబద్దాలు చెప్పి మోసం చేయడంలో ఆ కుటుంబీకులకు ఎవరూ సాటి రారు అని వ్యాఖ్యానించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి హామీలన్నీ గాలికి కొట్టుకుపోయాయని మండిపడ్డారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ పార్లమెంటు పరిశీలకులు రవీందర్రావు ఉత్తమ్ దల్వి మాట్లాడుతూ పరకాలలో రేవూరి గారి గెలుపు ఖాయం అయిందని, మెజారిటీ కోసం కార్యకర్తలు, నాయకులు పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే అని చెప్పారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

**డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. బుధవారంరోజు భువనగిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ల సమక్షంలో జరిగిన సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోతుందని స్థానికంగా ఉన్న అంతర్గత సమస్యలు పక్కకు పెట్టి ఉమ్మడిగా ఐక్యంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సమయం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు మేమే అభ్యర్థులం అనుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కార్యకర్తలు నాయకుల భవిష్యత్తుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రేపు అందరితో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకుని చర్చించి ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## మోయనికుంట గ్రామంలో వృద్ధులకు చలి పెట్టకుండా స్వేటర్లు పంపిణీ చేసిన దాతలు


ముస్తాబాద్ నవంబర్. 01 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు గ్రామంలో ఉన్న వృద్ధులకు ప్రతీరోజుసాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు రోజు చాయ్ లు బిస్కెట్స్ఇవ్వడంజరుగుతుంది.ఇందులో భాగంగా.దాతలు ముందుకు వచ్చి ఈరోజు మోహినికుంట గ్రామంలో ఉన్న వృద్ధులకు చలి రక్షణ కోసం స్వేటర్లు అందించడం జరిగిందిలిఇట్టి కార్యక్రమన్ని స్థాపించినలిరైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు సేవా దృప్పతాన్ని గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్. పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు ఏనుగు వేణుగోపాల్ రావు గ్రామ పెద్దలు రాజాం రాజేశం యాదవ్, మెరుగు నాంపల్లి గౌడ్, జంపేల్లి ఆంజయ్య,శీలం బాల్ నర్సింహులు, మార్కంటి రాములు తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావు . గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## దుగ్గొండి మండలంలో దొంతికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

నర్సంపేట 1 నవంబర్ (వాయిస్ టుడే) దుగ్గొండి మండలం చలపర్తి గ్రామంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగారావు ఆధ్వర్యంలో బిజెపి నుండి 20 కుటుంబాలు , బిఆర్ఎస్ నుండి 16 కుటుంబాలు బి ఆర్ ఎస్ ,బి జె పి పార్టీలను వీడి నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో చేరారు. బి ఆర్ ఎస్, బి జె పి నుండి చేరిన వారు నల్ల తిరుపతిరెడ్డి శ్రావణ్ రెడ్డి,శశి కుమార్ రెడ్డి చంద్రారెడ్డి,శంకేష్ రాజేందర్ కుమార్ స్వామి,అనగొని స్వామి సూసైట్ డైరెక్టర్, కోల మహేందర్ నీలగిరి రాజకుమార్ మొలంగూరి రఘువర్మ, రమేష భాస్కర్ రాజు సురేష్ రెడ్డి, అశోక్. సాయిరెడ్డి,రాజకుమార్ రెడ్డి, నరేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి సంతోష్ రెడ్డి రమణారెడ్డి మహేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి రాంబాబు సాంబయ్య ప్రభాకర్ తిరుమలేష్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి,చలపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్ల యాదవరెడ్డి,చలపర్తి గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్ ,నర్సంపట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ అశోక్, చలపర్తి గ్రామ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరమాల మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 40 మంది చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 1:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నుండి పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో కేకే మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. చీర్ల శ్రీనివాస్, మహేందర్ గౌడ్, ఆర్ సింగ్ నాయక్, కుర్ర ప్రకాష్, గొల్లపల్లి నరసయ్య, సంతోష్,లడ్డూరి లింబాద్రి, మహమ్మద్ అరీఫ్, శ్రీను, అర్జా నాయక్,మధు, మోహన్, అమృత,చంద్రయ్య, యాదగిరి, యాకోబు, చిన్న మల్లయ్య, శంకరయ్య, దేవరాజు, రవి, శ్రీను, కిష్టయ్య, లింగం బీరయ్య, లింగం, మల్లారపు రవి, లింబాద్రి శంకరయ్య, రాకేష్,రాములు, శేఖర్ లు తదితరులు పార్టీలో చేరారు.

## నర్సంపేట పట్టణ భవన నిర్మాణ కార్మికులచే ఆత్మీయ సమావేశం నిర్వహించినపెద్ది



నర్సంపేట 1 నవంబర్ (వాయిస్ టుడే) నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి , నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర జల వనరుల కార్పొరేషన్ చైర్మన్ వి.ప్రకాష్ ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూకార్మికవర్గ పక్షపాతి బి.ఆర్.ఎస్ పార్టీ.ఒకప్పటి నర్సంపేటకు ఇప్పటి నర్సంపేటకు అభివృద్ధిలో మార్పు ఉందో లేదో మీరే గమనించండి మిత్రులారా...! నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిని నేనుఎన్నికలు మాత్రమే నా కాన్సెప్ట్ కాదు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకే నా ధ్యాస.అభివృద్ధిపై విజన్ ఉంది ఎవరికో..? ఓట్ల కొరకు మాత్రమే దర్శనం ఇచ్చే వారు ఎవరో...? అర్థం చేసుకొని ఆశీర్వదించాలని కోరారు.

## బి. ఆర్. ఎస్. పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు



వరంగల్ 1అక్టోబర్ వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ తూర్పునియోజకవర్గం కి చెందిన బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు కర్నే రవీందర్ పార్టీ కి రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా తనకు పార్టీలో జరిగిన అన్యాయాన్ని గురించి మాట్లాడుతూ తాను 20 ఏళ్లుగా పార్టీకోసం ఎంతగానో తను సేవ చేశానని, గడిచిన శాసనసభ, గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించి పార్టీ విజయంలో భాగం అయ్యానని .రెండు సార్లు కార్పొరేషన్ ఎన్నికలలో టికెట్ ఇయ్యకున్న పార్టీ గెలుపుకు క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పని చేశానని, కరోనా సమయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,ఉద్యమ సమయంలో నిరవధిక సమ్మె సకల జనుల సమ్మె కొవ్వొత్తుల ర్యాలీ ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు, కానీ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నియంత పోకడలు, పార్టీలో సీనియర్ నాయకుల పై పార్టీ వ్యవహరించే విధానాలు దారుణంగా ఉన్నాయని చాలా సందర్భాల్లో పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్నావని సూచించినప్పటికీ నాపై వ్యక్తిగత కక్షతో నా పెద్ద కుమారుని మీద తన అనుచరులతో దాడి చేయించాడని, ఇప్పటి కోసం భూకబ్జాలు చేస్తూ, వ్యాపారుల వద్ద కమిషన్లు వసూళ్లు చేస్తూ పార్టీ పేరును నియోజకవర్గంలో నాశనం చేస్తూ వచ్చాడని తను చేసే అక్రమాల గురించి ప్రశ్నిస్తే ఇదిగో ఇలా దాడులకు తెగబడుతున్నారని పార్టీ అధిష్టానానికి ఆయన వైఖరి పై ఎన్నో సార్లు పిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందన్నారు, అందుకే ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ నియంతృత్వాన్ని , పార్టీ అధిష్టానం తీరును వ్యతిరేకిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తన ఆవేదన వ్యక్తం చేశారు,

ఇన్నిరోజులు ప్రజలకు సేవ చెయ్యాలని లక్ష్యం తో భారస లో ఉన్నానని కానీ ఈ పార్టీ ప్రజలకు సేవ చేయడం కాదు, ప్రజలను మోసం చేస్తుందని గ్రహించి రాజీనామా చేయడం జరిగిందనీ కర్నె రవిందర్ ఈ సందర్భంగా తెలియజేసారు.

## యశస్విని రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

తొర్రూర్ 1అక్టోబర్ (వాయిస్ టుడే) పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించరు. కార్యక్రమం లో కౌన్సిలర్స్ భూసాని రాము, నరుకుటి గజానంద్, వినోద్, గాండ్ల సంజీవ, కర్ర అశోకు రెడ్డి, వెంకటాచారి, రాములమ్మ, అలువాల సోమయ్య ,అచ్చిరెడ్డి, బిక్షం గౌడ్, కుషాల్, మనోహర్, నవీన్, సందీప్, రాజేష్, చంటి ప్రవీణ్, సాయి ,సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో 150 మందికి ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షలు..




వాయిస్ టుడే రుద్రంగి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామములోని ఇందిరా చౌక్ లో ఉదయం 6.00 నుండి 7.30 వరకు దాదాపు 150 మందికి డయాబెటీస్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది.ఇందులో 15 మందికి కొత్తగా డయాబెటీస్ నిర్ధారణ అయినందున వారిని ఆసుపత్రిలో చెక్ చేసుకోవలసినదిగా చెప్ప నైనది.ఈ కార్యక్రమములో 320జి లయన్స్ జిల్లా క్యాబినెట్ మెంబర్ లయన్ తిపిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో అన్ని అనారోగ్యాలకు మూల కారణం డయాబెటీస్ అని, అందరూ జాగ్రత్తగా ఉంటు ఆరోగ్య నియమాలు పాటించాలని అన్నారు.రుద్రంగి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మంచె రమేశ్ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ కల్గించే పనులు లేదా ఉదయం వేళ నడకను దినచర్యగా పెట్టుకోవాలని,మితంగా అన్నము తీసుకుంటూ సరియైన ఆహార నియమాలు పాటించాలని రాత్రి వేళ తప్పకుండా అల్పాహారం మాత్రమే తీసుకోవాలని అన్నారు.ప్రతి రోజూ వివిధ ప్రాంతాలలో నవంబర్ నెల మొత్తము రోజులు పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ లయన్ బండి యాదగిరి,కోశాధికారి లయన్ కోమిరే శంకర్,మాజీ అధ్యక్షులు లయన్ అంబటి శంకర్,లయన్ కర్ణవత్తుల దేవేందర్ రావు, లయన్ గొడికర్ హీరోజి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఆరోగ్య శిబిరాలు



జగిత్యాల బ్యూరో (నవంబర్ 01,23)వాయిస్ టుడే :జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి జగిత్యాల డాక్టర్ ఎన్ శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లోని కాశెట్టివాడ, గిరికల కాలనిల యందు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి, జ్వరపీడితులకు చికిత్స, మందులను అందించి, మనోధైర్యమును కలిగించారు.ఇల్లు, దాని పరిసరాలలో నీరు నిల్వాలు ఉండకుండ చూసికోనుచు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే నిర్వహిస్తు,ఖాళీ కొబ్బరి బోండాలు,కూలర్లు, టైర్లు, చూపులు, పూలకుండీలు, రోళ్ళు,నీటి నిలువ కుండీలు నుండి నీటిని తొలగించి ఆరబెట్టి తిరిగి నింపుకొని, దోమల పెరుగుదలను అరికడుతూ జ్వరము బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఇటీవల చనిపోయిన బాలిక సమన్వి తల్లిదండ్రులను పరామర్శించి దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లు వివేక్, వినయ్, సతీష్ కుమార్ ఎంపీహెచ్ ఈ ఓ , వెంకటేష్ ఎంపీహెచ్ యస్ , భూమ్ లాల్, మహేంద్ర, శోభన్, రాణి, సరిత ఎంపీహెచ్ లు,బ్రీడింగ్ చెకర్ రవి, జయకర్, శ్రీధర్ యల్టీ , ఆశా కార్యకర్త లు యశోద, రమ్య, విజయ, మంజుల, కృష్ణవేణి, సత్యగంగ పాల్గొన్నారు.

## దాసరి తోనే అభివృద్ధి మూడోసారి ఆదరించండి

**ఎమ్మెల్యే సతీమణి దాసరి పుష్పలత**



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ నవంబర్ 1 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ గెలిస్తేనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలత రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 13, 14 ,15 వార్డులలో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటాఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గృహినీలకు కుంకుమ బొట్టు పెడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన స్ఫూర్తితో పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయం సాధించిన అనంతరం రెండు పర్యాయాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు వేల కోట్ల రూపాయలు వెచ్చించి పెద్దపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకువచ్చారని రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు రాష్ట్రంలో బి ఆర్ ఎస్ విజయం సాధిస్తే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెడతారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అందించే పథకాలను గృహిణులకు కరపత్ర రూపంలో అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ లతోపాటు స్థానిక కౌన్సిలర్లు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు పలువురు పాల్గొన్నారు.